జాతకం

గ్రహ దోషములు – పరిహారాల

బుధుడు: జాతక చక్రంలో బుధుడు బలహీనంగా ఉన్నట్లయితే.. నరాల బలహీనత, జ్ఞాపకశక్తి లేకపోవటం, చదువులో అభివృద్ధి లేకపోవడం, నత్తిగా మాట్లాడడం, వ్యాపారాల్లో నష్టాలు, సరైన సమయానికి సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, తెలివితేటలు లేకపోవడం, కుటుంబంలోని స్త్రీల వలన ఇబ్బందులు, షేర్ల యందు నష్టం కలుగుట, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, చర్మవ్యాధులు, తీర్పులు సరిగా చెప్పలేకపోవడం, అనుమానం, తరుచూ ధననష్టం మొదలగునవి జరుగుచున్న ప్పుడు బుధ గ్రహ దోషంగా గుర్తించి.. బుధ గ్రహానుగ్రహం కొరకు విష్ణు సహస్రనామం పారాయణ చేయడం, వేంకటేశ్వరస్వామి వారిని, విఘ్నేశ్వర స్వామి వారిని ప్రార్థించుట, వారికి సంబంధించిన క్షేత్రాలను దర్శించుట, ఆవుకు పచ్చగడ్డి, తోటకూర లాంటివి ఆహారంగా ఇచ్చుట, పెసలు దానం చేయుట, విద్యార్థులకు పుస్తకాలను దానం చేయట వలన బుధుని యొక్క అనుగ్రహం కలుగుతుంది.

గురువు: జాతకంలో గురువు బలహీనంగా ఉన్నచో జీవితంలో సుఖము, సంతోషం లేకపోవుట, దైవం పై నమ్మకం లేకపోవుట, పెద్దల యందు గౌరవం లేకపోవుట, ఆచారములు పాటించకుండుట, సాంప్రదాయ విరుద్ధంగా ప్రవర్తించుట, తరుచూ అనారోగ్యానికి గురి అగుట, అహంభావం, భోజనప్రియత్వం, గురువుల పై గౌరవం లేకపోవుట, సొంత ఊరిలో అభివృద్ధి లేకపోవుట, ఉన్నత విద్యకు ఆటంకాలు, నియంతగా ప్రవర్తించుట, ధనమునకు ఇబ్బందులు కలుగుట, ఎన్ని పూజలు, వ్రతాలు చేసినా ఫలితం లేకపోవుట, జీర్ణశక్తి లేకపోవుట, లివర్‌కు సంబంధించిన వ్యాధులు కలుగుచున్నప్పుడు గురుగ్రహ దోషంగా గుర్తించి గురు గ్రహ అనుగ్రహం కొరకు గురుచరిత్ర పారాయణ చేయడం, గురువులను గౌర వించుట, దైవ క్షేత్రములు సందర్శించుట, శనగలు దానం చేయుట, పంచముఖ రుద్రాక్షను లేదా కనక పుష్యరాగ మును ధరించవచ్చును.

శుక్రుడు: జాతకంలో శుక్రుడు బలహీన ముగా ఉన్నప్పుడు స్త్రీలకు అనారోగ్యము కలుగుట. వాహన సౌఖ్యము లేక పోవుట. భార్యాభర్తల మధ్య అన్యో న్యత లేక పోవుట. వ్యసనముల యందు ఆసక్తి, వివాహం ఆలస్యం అగుట, కిడ్నీ వ్యాధులు, కంటి యం దు శుక్ల ములు వచ్చు ట, మధుమే హము, మూ త్ర సంబంధ వ్యాధులు క లుగును. వ్యభిచారం, మత్తు పానీ యాలు సేవించుట, కుటుంబంలోని స్త్రీలకు

అనారోగ్యము, వారి యొక్క అభివృద్ధి సరిగా లేనప్పుడు శుక్ర గ్రహ దోషముగా గుర్తించి శుక్ర గ్రహ అనుగ్రహం కొరకు లక్ష్మీ అమ్మవారిని పూజించుట, లక్ష్మీ స్తోత్రము పారాయణం చేయుట, బొబ్బర్లు దానం చేయుట, వివాహం కాని స్త్రీలకు వారి వివాహం సహకరించుట, స్త్రీలను గౌర వించుట. వజ్రం ఉంగరం ధరించుట, సప్త ముఖి రుద్రాక్షను ధరించుట వలన శుక్ర గ్రహ అనుగ్రహము పొందవచ్చును.

శని: ఆయుష్షు కారకులు అయిన శని జాతక చక్రము నందు బలహీనముగా ఉన్నచో బద్ధకము, అతినిద్ర దీర్ఘకాలిక వ్యాధులు, సరయిన ఉద్యోగము లేకపోవుట, జన సహకారం లేకపోవుట, ఎముకలు, కీళ్లు, నరములకు సంబంధిచిన వ్యాధులు, తల్లిదండ్రులలో విరోధములు, ఇతరుల ఆధీనములో పని చేయుట, సేవకా వృత్తి, నీచ వృత్తులు చేపట్టుట, గౌరవం లేకపోవుట, వ్యసనపరుడు అగుట, చెడు వ్యక్తులతో సహవాసం, మలినముగా ఉండుట, పాడుపడిన గృహముల యందు జీవించుట, ఇతరుల ఇంట్లో జీవనము సాగించుట, భార్య పిల్లలు అవమానించుట, కుటుంబమును విడిచి అజ్ఞాతముగా జీవించుట, సరయిన భోజనం కూడా లేకపోవుట మొదలగు కష్టములు కలుగును. శని గ్రహ అనుగ్రహమునకు శివునికి అభిషేకము చేయుట. విష్ణు సహస్ర నామాలు పారాయణం చేయుట. శనివారము నియమముగా ఉండుట, ఆంజనేయ స్వామి వారిని ఆరాధించుట, హనుమాన్ చాలిసా పారాయణం చేయుట, స్వామి అయ్యప్ప మాల ధారణ చేయుట, శని గ్రహానికి శని త్రయోదశి రోజున తైలాభిషేకం చేయుట. నల్ల నువ్వులు దానము చేయుట, వృద్ధులకు, బీదవారికి చెప్పులు, దుప్పటి, గొడుగు, స్టీలు వస్తువులు దానం చేయుట, నీలము ఉంగరం గాని నాలుగు ముఖములు గల రుద్రాక్షను ధరించుట వలన శని గ్రహ అనుగ్రహం కలుగుతుంది.

రాహువు: రాహువు జాతక చక్రంలో బలహీనముగా ఉన్నప్పుడు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయుట, నీచ స్త్రీలతో సహవాసము, అన్య స్త్రీలతో సంబంధము, వయస్సులో తన కంటే పెద్ద వారు అయిన స్త్రీలతో అక్రమ సంబంధ ములు కలిగి యుండుట, మత్తు పదార్థాములకు బానిస అగుట, పరువు పొగుట్టుకొనుట, చిన్న వయసులోనే ప్రేమలో పడుట, వ్యసనములు యందు ఆసక్తి చూపుట, చర్మవ్యాధులు, కుష్టు లాంటి వ్యాధులు, జైలు శిక్షలు అనుభవించుట, విద్యార్థులు విద్య మధ్యలో మానివేయుట, పాడుపడిన గృహములలో నివసించుట, ఇంట్లో బొద్దింకలు, పందికొక్కులు, పాములు వంటివి సంచరించటం. ■

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : .....

పుట్టిన తేదీ : .....

పుట్టిన సమయం : .....

పుట్టిన వూరు (మండలం) : .....

ప్రశ్న : .....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం

sunday@suryaa.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

28-6-2015 నుండి 4-7-2015 రాశిఫలం

మేషం: Aries (అశ్విని, భరణి, కృత్తిక – 1) వారారంభంలో శ్రమకు ప్రతిఫలం, ఆరోగ్య అవసరాలకు ఖర్చు. ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, పరోపకారం. వృత్తి వ్యాపారాల్లో లాభం, నూతన ఉద్యోగావకాశం. పిల్లల వల్ల ఖర్చు, స్పెక్యులేషన్లలో నష్టం. సమావేశాలు క్లబ్బులు పార్టీల్లో అధిక వ్యయం. వారం మధ్యలో బంధువుల రాకపోకలు, ఉత్తర ప్రత్యుత్తరాలు. పర్యటన, ముద్రణ, ప్రచురణ రవాణాలకు అనుకూలం. శ్రమాధిక్యం, ప్రయాణాల వల్ల త్రిప్పట.

వృషభం: Taurus (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2): వారారంభంలో కళలు, క్రీడల్లో రాణింపు, పిల్లలు ప్రియతములలో శుభపరిణామాలు, ప్రేమలో సఫలత. సాంఘిక కార్యక్రమాల్లో ఆసక్తి, పెద్దలు ప్రముఖులతో పనులసానుకూలత, దూరప్రయా ణం. దూరపు వ్యక్తులతో సంప్రదింపులు, ఉన్నత విద్యావకాశాలు.

మిధునం: Gemini (మృగశిర –3,4, వారారంభంలో పూజలు, పునస్కారాల్లో ఆసక్తి ధార్మిక సంస్థల్లో కీలక బాధ్యతలుంటాయి. రుణ యత్నాల సఫలత, రావలసిన క్లెయిముల వసూలు, బంధువుల్లో ఒకరికి అనారోగ్యం, ఒక దుర్వార్త, ప్రయాణాల వల్ల ఇబ్బంది. వారం మధ్యలో కొత్త నిర్ణయాలు, నూతన ఉత్సాహం. ఆరోగ్యం మెరుగు. సంప్రదింపులు, చర్చలు.

కర్కాటకం: Cancer (పునర్వసు –4,) వారారంభంలో సంఘాలు, క్లబ్బులు, పార్టీల్లో చేరిక. వాటిలో కీలకపాత్రపోషిస్తారు. దూరపు వ్యక్తులు సంస్థలతో పరిచయం. వారితో పనుల సాఫల్యం. సభలు, సమావేశాలు, పార్టీల్లో ఖర్చు. రుణదాతలు, సంస్థల నుండి వత్తిడి. వారం మధ్యలో రుణయత్నాల సఫలత, రావలసి మొత్తాల అందుబాటు. దైవచింతన, విశ్రాంతి.

సింహం: Leo (ముఖ, పుబ్బ, ఉత్తర –1): వారారంభంలో వ్యాపారాల్లో లాభం, అదనపు రాబడి, ఉద్యోగంలో పదోన్నతి. స్వయం ఉపాధి లేక నూతన ఉద్యోగావకాశం. వ్యాపార విస్తరణకు రుణ సేకరణ, వ్యక్తిగత విషయాలకు వృత్తి బాధ్యతలకు ఘర్షణ. వ్యాపారంలో పోటీదారుల వల్ల ఇబ్బంది. ఉద్యోగ బాధ్యతల వల్ల శ్రీమతి లేదా శ్రీవారితో ఎడబాటు.

కన్య: Virgo (ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2): వారారంభంలో దూరపు బంధుమిత్రుల రాక, వర్తమానం, యాత్ర. ఉన్నత విద్యావకాశాలు, వైజ్ఞానిక కార్యక్రమాల్లో సత్ఫలితాలు. ప్రతిభకు గుర్తింపుగా దూరం నుండి ఆహ్వానం. ప్రయాణాల వల్ల అస్వస్థత. రహస్య కార్యకలాపాల వల్ల అపఖ్యాతి. వారం మధ్యలో వృత్తి ఉద్యోగాల్లో శుభ పరిణామాలు, అధికారులు, పెద్దల సహకారం మన్నన. విరోధుల వల్ల ఇబ్బంది.

తుల: Libra (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3): వారారంభంలో రుణ యత్నాల సఫలత, రావలసిన మొత్తాల అందుబాటు. ఆర్థిక లావాదేవీలు, స్థిర చరాస్తుల క్రయవిక్రయాల్లో లాభం. గృహావసర వస్తువుల కొనుగోలు, కానుకల స్వీకారం. పోటీల్లో ఓటమి, స్పెక్యులేషన్లలో నష్టం. పిల్లల వల్ల ఖర్చు.

వృశ్చికం: Scorpio (విశాఖ –4వారారంభంలో సాంఘిక సంబంధాలు, జనాకర్షణ పెరుగుదల, ఎన్నికలు పోటీల్లో విజయం, పనిచేస్తున్న పార్టీలో లేక సంస్థలో కీలకపాత్ర. కొత్త పరిచయాలు, ప్రేమ వివాహాలు. కళాసాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి,క్రీడలు, పోటీల్లో రాణింపు. విరోధులవల్ల ఇబ్బంది. కుటుంబ కలహాలు.

ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): వారారంభంలో శ్రమకు ప్రతిఫలం, అదనపు ఆదాయం. ఇంటిపనుల పట్ల ఆసక్తి, ఇంట్లో జరిగే శుభ కార్యం కోసంఏర్పాటు. ఆరోగ్య వసరాలకు, ఫిట్నెస్ కోసం ఖర్చు. ఉద్యోగ సమస్యలు, ఒక అశుభ సమాచారం అందుతుంది. వారం మధ్యలో కొత్త పరిచయాలు.

మకరం: Capricorn వారారంభంలో ప్రతి భకుగుర్తింపు, కళలు, క్రీడల్లోరాణింపు. సాంస్కృ తిక కార్యక్రమాల్లో ఆసక్తి. ప్రేమలో సఫలత. దూరంలో నివసిస్తున్న పిల్లలు,బంధువులు, ప్రాయతములతో సంభా షణ. వినోద కాలక్షేపం. స్పెక్యులేషన్లలో నష్టం, పిల్లల వల్ల ఖర్చు. వారం మధ్యల వ్యవసాయం ఫలసాయం పరిశ్రమల్లో అధికోత్పత్తి, విస్తరణ.

కుంభం: Aquarius వారారంభంలో స్థిర చరాస్తి వ్యవహారాల్లో లాభం. ఇంటి పనుల కోసం ఖర్చు, గృహనిర్మాణానికి, విస్తరణకు నిధుల లభ్యత. ఇంట్లో ఒకరికి ఆరోగ్యపరీక్ష, చికిత్స. కుటుంబంలో ప్రతికూల వాతావరణం. వారంమధ్యలో పిల్లలు, శ్రీమతి లేదా శ్రీవారికి సంబంధించి శుభపరిణామం. స్పెక్యులేషన్‌లో నష్టం. పిల్లలవల్ల ఖర్చు. విలాసాలకు అధికవ్యయం.

మీనం: Pisces (పూర్వాభాద్ర –4,) వారారంభంలో బంధు మిత్రుల సమాగం. కొత్త స్నేహ పరిచయాలు, వివాహయత్నాలు. భార్య లేదా భర్తకు సంబం ధించి శుభపరిణామం. ఒక శుభ ఆహ్వానం. సంప్రతింపులు, చర్చలు, లాభదాయక అగ్రిమెంట్లు, యూనియన్లు, సంఘాలు, క్లబ్బులు, రాజకీయపార్టీల్లో సభ్యత్వం. వాటిలో కీలకపాత్ర. కార్యభారం, అలసట.

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు, ఫోన్: 8143383814. www.padmajaastro.com